మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

స్వర్ణకాంతులతో అఖిలాండ నాయకుడు

▸▸ వైభవోపేతంగా శ్రీకురుమూర్తి స్వామి వారి అలంకారోత్సవం ▸▸ కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

▸▸ ఆభరణాలకు మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రత్యేక పూజలు



స్వామివారి ఆభరణాలను ఆలయ అర్చకులకు అందజేస్తున్న దృశ్యం

చిన్నచింతకుంట, నవంబరు 14 ప్రభాతవార్త: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన శ్రీకురుమూర్తి స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన స్వామివారి స్వర్ణాభరణాల ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారి స్వర్ణాభరణాలకు గోవింద నామస్మరణలు, మంగళ వాయిద్యాల నడుమ ఆత్మకూరు పట్టణం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.అమరచింత నుంచి పద్మశాలీలు స్వామివారికి ప్రత్యేకంగా నేసిన పట్టు వస్త్రాలను ప్రత్యక్ష పూజలు చేసి తీసుకురాగా, ఆత్మకూరులోని ఎస్‌బీఐ బ్యాంకులో భద్రపరిచిన స్వామివారి స్వర్ణాభరణాల పెట్టెను బ్యాంకు అధికారులు దేవస్థాన ఈవో మదనేశ్వర్ రెడ్డి, చైర్మన్ బత్తుల బాలరాజు, విశ్వకర్మ ప్రతినిధుల సమక్షంలోలాకర్ నుంచి బయటకు తీశారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, రాజా శ్రీరాంభూపాల్, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, పాలకమండలి సభ్యులు, వేదపండితులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం ఆనవాయితీ ప్రకారం గాడి వంశస్థులు స్వర్ణాభరణాల పెట్టెను తలపై పెట్టుకొని శోభయాత్ర కొనసాగింది. సంప్రదాయ కుర్వదోళ్లు, భాజాభజంత్రీలు, మేళతాళాల మోతలు, శివసత్తుల పూనకాలు, డీజే హోరు, బాణసంచా పేలుళ్ల మధ్య ఊరేగింపు అట్టహాసంగా సాగింది. కేరళ కళాకారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక వాయిద్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది.ఊరేగింపు పొడవునా స్వామి వారి స్వర్ణాభరణాలను దర్శించుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. ఎన్నో ఏళ్ల తర్వాత తొలిసారి చెరువు కట్టలోని పరమేశ్వరుని ఆలయంలో స్వామివారి స్వర్ణాభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ అరుదైన ఘట్టాన్ని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం చెరువుకట్ట మీదుగా ఊరేగింపు మదనాపురం మండలంలోని కొత్తపల్లికి చేరుకోగా, గ్రామస్థులు పూలు చల్లుతూ ఘనస్వాగతం పలికారు. అనంతరం దుప్పల్లి మీదుగా మధ్యాహ్నం రెండు గంటల సమయంలో అమ్మాపురంకు చేరుకోగానే స్వామివారి ఆభరణాలకు ముక్కెర వంశీయులు రాజా శ్రీరాం భూపాల్ ఘన స్వాగతం పలికారు. వారి స్వగృహంలో స్వామివారి ఆభరణాలకు వేదపండితులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ డీకే అరుణ,ఎమ్మెల్యే జిఎంఆర్‌తో పాటు పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఆభరణాల పెట్టెను దర్శించుకున్నారు.అక్కడి నుంచి నంబి వంశీయులు స్వామివారి ఆభరణాల పెట్టెను తలపై ఉంచుకొని కాలినడకన అమ్మాపురం పురవీధుల గుండా సాయంత్రం స్వర్ణాభరణాలు స్వామివారి గుట్టకు చేరుకున్నాయి. అధికారుల సమక్షంలో ఒక్కో ఆభరణాన్ని పరిశీలనతో పాటు లెక్కించి ఆలయ అర్చకులకు అప్పగించారు. స్వర్ణభరణాల అలంకరణతో అఖిలాండ నాయకుడు -మిగతా4లో..



స్వామి వారి ఆభరణాల పెట్టెను దర్శించుకుంటున్న ఎంపీ డీకే అరుణ

అంగరంగ వైభవంగా శ్రీకురుమూర్తి స్వామి పట్టు వస్త్రాల ఊరేగింపు



శ్రీమార్కండేయ స్వామి దేవాలయంలో పట్టు వస్త్రాలకు ప్రత్యేక పూజలు

అమరచింత నవంబరు 14, ప్రభాత వార్త: ఉమ్మడి జిల్లాలో పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అమరచింత పట్టణా చెందిన పద్మశాలీలు అనావైతిగా శ్రీకురుమూర్తి స్వామికి పట్టు వస్త్రా లు సమర్పిస్తారు. గత వారం రోజులుగా నియమ నిష్టాల తో చేనేత కార్మికులు శ్రీ మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక మొగ్గం పై తయారుచేసిన పట్టు వస్త్రాలను శని వారం శ్రీమార్కండేయ స్వామి దేవాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం శ్రీమార్కండేయ స్వామి దేవాలయం నుండి భాజా భజంత్రీలతో బాణాసంచ కాల్చుతూ భక్తి శ్రద్ధలతో భారీగా ఊరేగింపు నిర్వహిం చారు. అనంతరం శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తి శ్రద్ధలతో చేనేత కార్మికులు తయారు చేసిన శ్రీకురుమూర్తి స్వామిపట్టు వస్త్రాలను రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి శ్రీ కురుమూర్తి స్వామి పట్టు వస్త్రాలను తలపై పెట్టుకొని ఊరేగింపులో పాల్గొ న్నారు. అలాగే శ్రీమార్కండేయ స్వామి దేవాలయంలో పట్టు వస్త్ర పూజా కార్య క్రమంలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాల్గొని ప్రత్యే కంగా దర్శించుకున్నారు. అలాగే తెలం గాణ రాష్ట్ర టాడి ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, మంత్రి డాక్టర్ వాకిటితో కలిసి ఊరే గింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ రవియాదవ్,



పట్టు వస్త్రాలను తలపై పెట్టుకొని మోస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

కౌన్సిలర్ మేరువరాజు, మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్, టిఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరేష్ రెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షులు పారుపల్లి సత్తన్న, దేవరకొండ లచ్చన్న, తిరుమల రఘు, తిరుమలరమేష్, క్యామ భాస్కర్, పారు పల్లి ఉషన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రవికాంత్, రమేష్ ముదిరాజ్, కమలాకర్ గౌడ్, తిరుమలనరసింహా, నరేష్, మహంకాళి శివ, ఆయా పార్టీల నాయకులు పట్టణ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

16న కలెక్టరేట్‌లో పిల్లల ప్రత్యేక ప్రజావాణి

◆ బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక ◆ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 14 ప్రభాతవార్త : బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 16వ తేదీ సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో పిల్లల కోసం ప్రత్యేకంగా బాలల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలల హక్కులపై సమాజంలో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, చిన్నారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగే సాధారణ ప్రజావాణి ప్రాంగణంలోనే పిల్లల కోసం ప్రత్యేక డెస్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.ఈ ప్రత్యేక ప్రజావాణి ద్వారా పిల్లలు తమకు ఎదురవుతున్న సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వినతిపత్రాలు సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, పోషకాహారం, బాలల రక్షణ, ప్రాథమిక సౌకర్యాలు, సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ పథకాల ద్వారా అందాల్సిన ప్రయోజనాలు తదితర అంశాలపై తమ సమస్యలను తెలియజేయవచ్చన్నారు. బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతఅని,పిల్లలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వ శాఖలతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. పిల్లలు నిర్భయంగా తమ సమస్యలను అధికారులకు తెలియజేసేందుకు ఈ ప్రత్యేక వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.కావున జిల్లాలోని పిల్లలు, వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాలల హక్కులకు సంబంధించిన సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ కోరారు.



జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

సమిష్టి పోరాటానికి సానుకూల ఫలితం

ప్రభుత్వ లిఖితపూర్వక హామీ.. సమ్మె విరమణ

నాగర్‌కర్నూల్, నవంబరు 14 ప్రభాతవార్త : జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 32 రోజుల పాటు ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించిన నిరవధిక సమ్మెకు సానుకూల ఫలితం లభించిందని నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా అధ్యక్షుడు డా. బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దామగట్ల కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల ప్రధాన డిమాండ్లైన రెగ్యులరైజేషన్, 100శాతం గ్రాస్ శాలరీ చెల్లింపు, ఉద్యోగ భద్రత, జీవిత బీమా, ఆరోగ్య బీమా,హెల్త్ కార్డులు, ప్రమాదబీమా వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలతో పాటు, స్టేట్ హెల్త్ సొసైటీ పరిధిలోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్ట్ విధానంలోకి మార్చే అంశంపై ప్రభుత్వం నుంచి లిఖితపూర్వక హామీలు లభించడం హర్షణీయమన్నారు.ఉద్యోగుల సమస్యలపైసానుకూలంగా స్పందించి, చర్చల ద్వారా పరిష్కారానికిమార్గం చూపిన ముఖ్యమంత్రికి, డిప్యూటీ ముఖ్యమంత్రి, వైద్యఆరోగ్య శాఖ మంత్రికి, పర్యాటక, ఎక్సైజ్ శాఖ



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు డా. బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దామగట్ల కుమార్

ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గమకి, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సి ఎఫ్ డబ్ల్యూ నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్చలకు సహకరించి, సానుకూల నిర్ణయాలుతీసుకునే ప్రక్రియలో తమ వంతు సహకారం అందించిన ప్రతి ఒక్క అధికారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

ఆత్మకూర్ నవంబరు 14, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి వెల్లడించారు. శనివారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో జరిగిన చేయుత పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితుల తో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాల పంపిణీ విషయంలో రాజీపడడం లేదని పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేయడం తమ ప్రభుత్వ విధానమని ఆయన అన్నారు. గడచిన పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పేదలకు ఒక్క రేషన్ కార్డు గాని ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇల్లు కూడా నిర్మించలేని ప్రతిపక్ష పార్టీల నాయకులుఅనవసర రాజకీయ రాద్ధాంతం చేస్తూ ప్రజాప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి అడ్డంకిగా మారడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణానికి ఇప్పటికే డయాలసిస్ కేంద్రం ఏర్పాటు



చేయూత పింఛన్ మంజూరి పత్రాలను లబ్ధిదారులకు అందజేస్తున్న మంత్రి

చేసిరోగుల బాధలు అర్థం చేసుకున్నామని అంతేకాకుండా పట్టణంలో 50 పడకల ఆసుపత్రి నూతనంగా నిర్మింపజేసి ఆధునిక వసతులతో కూడిన ఉచిత వైద్యం పేద ప్రజలకు అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఆత్మకూరు పట్టణ సమీపంలో కృష్ణా నదిపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేసి నాలుగవసర రహదారితో ఆత్మకూర్ పట్టణ రూపురేఖలు మార్చబోతున్నామని ఆయన తెలిపారు. పట్టణ సమీపంలోని పరమేశ్వర స్వామి చెరువుకట్ట రోడ్డు వెడల్పు పనులు చేపట్టి ప్రజలకు రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా పనులు చేపట్టనున్నట్లుగా మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఒక ఆత్మకూరు మండలానికి 548 మంది చేయూత పెన్షన్లు మంజూరి చేయడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ఆయన అన్నారు. మక్తల్ నియోజకవర్గం లోని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా రూపుదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని ఎందుకు సంబంధించి ప్రతిపక్ష పార్టీల నాయకులు అభివృద్ధికి తగు సూచనలు సలహాలు ఇవ్వాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఆర్డీవో సుబ్రహ్మణ్యం ఆత్మకూర్ తాసిల్దార్ చాంద్ పాషా ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ నాగమణి మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ శ్రీనివాసులు మున్సిపల్ కౌన్సిలర్లు దండు శ్రీనివాసులు, జుబేదాబేగం, కోట్ల తిరుపతయ్య, ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ రహమతుల్లా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తులసిరాజు యాదవ్ ఆత్మకూరు మండల పార్టీ మాజీ అధ్యక్షులు పరమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట నరసింహా రావు, మొగిలి గంగాధర్ గౌడ్, గణేష్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం

◆ జర్నలిస్టు కాలనీలో హైమాస్ట్ విద్యుత్ దీపాలు ప్రారంభించిన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి
◆ పాల్గొన్న మేయర్



హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో, నవంబరు 14 ప్రభాతవార్త : జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని జర్నలిస్టు కాలనీలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ విద్యుత్ దీపాలను ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలో మెరుగైన విద్యుత్ వెలుగులు అందుబాటులోకి రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఉత్తర మఠంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయాన్ని ఎమ్మెల్యే సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, దీపారాధన చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు.తదుపరి బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నారులతో కలిసి ఎమ్మెల్యే కేక్‌కట్ చేసి, వారికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారుల సంతోషమే సమాజానికి ఆనందమని పేర్కొంటూ,వారి అభివృద్ధికి ప్రతిఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, మైత్రి యాదయ్య, గుండా మనోహర్, కార్పొరేటర్ రామస్వామి, జర్నలిస్టులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

◆ భారత్ సమ్మిట్ పేరుతో దేశ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారు
◆ కాంగ్రెస్ వైఖరిపై బీజేపీ నేతల ఆగ్రహం



రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

సూత్రధారి దొరికే మరి..

పాత్రధారులను పట్టుకుంటారా?

● అంతరంగంలోకి వెళ్తే అ.ని.శా.కు మరికొందరు చిక్కేనా ? ● ఏఈ స్థాయిలో ఎస్టిమేషన్ వేస్తే అనుమతి ఏ స్థాయి వారు ఇస్తారు ?



కేఎల్‌ఐ కాలువ (ఫైల్)

నాగర్‌కర్నూల్,నవంబరు 14 ప్రభాతవార్త : ప్రభుత్వ అధికారులు ప్రజల ప్రయోజనం కోసం పని చేయాల్సింది పోయి, పైసా కోసం పక్కదారులు పట్టి ప్రజాధనాన్ని కొల్లగొట్టడం సరికాదని ప్రజా సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఈమధ్య కాలంలో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు అక్రమ సంపాదనకు ఆశపడి ఏసీబీ చేతిలో చిక్కుకుంటున్నారు. జిల్లాలో ఉన్న నీటిపారుదల శాఖ డివిజన్ 3 ఏఈ ని అవినీతి నిరోధక శాఖ మరియు ఆదాయం పన్ను శాఖ ఏకకాలంలో అతని నివాసంలో తనిఖీలు చేయడం నాగర్‌కర్నూల్ జిల్లాలో సంచలనం రేపింది. అతనికి ఆదాయం ఆస్తులు కోట్లలో ఉండడం అధికారులు గుర్తించారు. ఈ స్థాయిలోనే ఇంత అక్రమ సంపాదన సమకూర్చుకుంటే మరి అతని పైస్థాయి అధికారుల సంగతేంటని పలువురు చర్చించుకుంటున్నారు. రైతుల వ్యవసాయ ప్రయోజనం కోసం ఏర్పాటుచేసిన పనులకు ఎస్టిమేషన్ (విలువ) ఏఈ స్థాయిలో వేస్తే అతని పైనున్న డిఈ, ఈఈ, ఎస్.ఈ లు స్పష్టంగా పరిశీలించి దాని విలువ నిర్ణయిస్తారు. అలాంటప్పుడు కాంట్రాక్టర్ల ప్రయోజనం కోసం నిర్మాణ విలువ ఎక్కువ వేసినప్పుడు ఈ అధికారులు ఎందుకు అభ్యంతరం చెప్పలేదనే అనుమానాలు తలెత్తుతున్నాయి. మరి వారు ఎస్టిమేషన్ సరిగా పరిశీలిస్తే ఈ ఎఈ ఇంత ఆదాయం ఎక్కడి నుంచి వచ్చిందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పై స్థాయి అధికారుల పై పలు విమర్శలు ఉన్నాయి. విధులకు సరిగా హాజరు కారని, ఎప్పుడు వెళ్లి రైతుల అడిగిన సైడ్ దగ్గరికి వెళ్లారని, అక్కడికి వెళ్లి అడిగితే ఇప్పుడే వచ్చి రాష్ట్ర ప్రధాన కార్యాలయం ఈఎన్‌సి లో సమావేశం ఉందని అక్కడికి వెళ్లారని సమాధానం చెప్తుండేవాళ్ళని తెలుస్తుంది.అధికారులకు హైదరాబాద్ లోనే సొంతంగా ఇంజనీర్ కు సంబంధించిన కార్యాలయాలు పెట్టుకొని వ్యవహారాలూ ఉన్నాయని తెలుస్తుంది.కిందిస్థాయి అధికారులకు పనులు చక్కబెట్టి కాంట్రాక్టర్ ఏర్పాటు చేసిన గెస్ట్ హౌస్ లో రిలాక్స్ అయ్యే వారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వ్యవసాయానికి సాగునీరు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు తవ్వినా కాలువల మట్టి మరియు గ్రైనేట్ పరిసర ప్రాంతాల్లో ఉన్న క్రషర్‌మిషన్ యజమానులకు అమ్ముకుంటున్నారని పలుమార్లు స్థానికులు బహిరంగంగానే ఫిర్యాదు చేసినట్టు పరిశీలనలో తేలింది. ప్రభుత్వాలు ప్రజల ప్రయోజనం కోసం రైతుల వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రజలు కట్టిన పనుల్లోంచి వేల కోట్లు వెచ్చించి ప్రాజెక్టులు కడుతుంటే ఆ సొమ్మును అడ్డదారుల్లో దోచుకునే వారి పట్ల కఠినంగా వ్యవహరించాల్సినఅవసరం ఉందనిపలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇదే విషయంపై అధికారుల స్పందిస్తూ ఎస్టిమేషన్ అన్ని స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలన చేసిన తర్వాతే ఆమోదం తెలుపుతామని అన్నారు.

రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్



నీటిపారుదల శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్ తెలిపారు. నీటిపారుదల శాఖల అనే కాకుండా ఇతర ప్రభుత్వ శాఖల్లో ఇలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకుంటే తప్పకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని సూచించారు. ఇప్పటికైనా అధికారులు అధిక ఆదాయానికి ఆశపడకుండా ప్రజలకు సేవచేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

● ప్రజల రక్షణకు అంకితభావంతో పనిచేయాలి
● పరదేశి నాయుడుతోసహా 9 మంది పోలీసు అమరవీరులకు నివాళులర్పించిన జిల్లా ఎస్పీ డి.జానకి

మహబూబ్‌నగర్ క్రైం, నవంబరు 14 ప్రభాతవార్త: పోలీసు అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేనిది అని సోమశిల ఘటన అత్యంత విషాదకరం అని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి ధరావత్ అన్నారు. సోమశిల దుర్ఘటన జరిగి 33 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అప్పటి ఉమ్మడి మహబూబ్‌నగర్ -4లో..



మౌనం పాటిస్తున్న ఎస్పీ, పోలీస్ సిబ్బంది

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి

సంక్షేమ భరోసా

● కల్వకుర్తి డివిజన్‌లో 1,778 మందికి నూతన పింఛన్లు మంజూరు
● ఈ నెల 19 నుంచి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ
● సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
● కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, నవంబరు 14 ప్రభాతవార్త : పేదల సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలఫలాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.శనివారం కల్వకుర్తి పట్టణంలోని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కల్వకుర్తి డివిజన్ స్థాయి నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగాపింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిరోజూ సుమారు 18 గంటల పాటు శ్రమిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారని అన్నారు. కల్వకుర్తి డివిజన్‌లో మొత్తం 1,778 మందికి నూతన పింఛన్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19వ తేదీ నుంచి నూతనంగా మంజూరైన పింఛన్ల నగదు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.ఎన్నో రోజులుగా పింఛన్ల కోసం ఎదురు చూస్తున్న అర్హులైన పేదలకు ఈ నిర్ణయం ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు.వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన వర్గాలకు పింఛన్లు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు గౌరవప్రదమైన జీవనం సాగించేందుకు తోడ్పడతాయని అన్నారు. పేదల కష్టాలను అర్థం చేసుకుని వారికి అండగా నిలబడటమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.ఒకవైపు సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూనే, మరోవైపు రహదారులు, తాగునీరు,విద్య, వైద్యం, సాగునీరు -మిగతా4లో..

నెహ్రూ సేవలు ఎనలేనివి

● డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్



కాంగ్రెస్ కార్యాలయంలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకల్లో నాయకులు

మహబూబ్‌నగర్, నవంబరు14, ప్రభాతవార్త: మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జవహర్ లాల్ నెహ్రూ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి డీసీసీ అధ్యక్షులు, ఇతర నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ దేశ స్వాతంత్ర పోరాటంలో కీలకపాత్ర పోషించారని, అనంతరం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు దూరదృష్టితో ఎన్నో సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. పారిశ్రామిక, శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని కొనియాడారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమానత్వం, జాతీయసమైక్యత వంటి విలువలకు నెహ్రూ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, ఆశయ ఆశయాలునేటికి దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రజా సేవలో ముందుండాలని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా మాజీ ఎంపీ విఠల్ రావు జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, డీసీసీ ఉపాధ్యక్షులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, డిసిసి ప్రధాన కార్యదర్శులు రాములుయాదవ్, సాయిబాబా, ఎంఏ. కలీం, నాయకులు అజ్మత్‌అలీ, అవేజ్, ఫక్రు, గులాంజహీర్, తాహేర్, నర్సింహారెడ్డి, అక్బర్, గంగిరెడ్డి, అబ్రార్ హుస్సేన్, చందుయాదవ్, తిరుపతినాయక్, రాంచంద్రయ్య, అలీం, హకీమ్, మజర్ ఖాన్, నసీరుద్దీన్, నర్సింహ, జగదీష్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్‌కు ఘన స్వాగతం



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్‌కు స్వాగతం పలుకుతున్న కలెక్టర్, ఎస్పీ

మహబూబ్ నగర్ బ్యూరో, నవంబరు 14, ప్రభాతవార్త: తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్ శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ డి. జానకి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.ప్రేమలత మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్‌కు మొక్కను అందజేసి ఆహ్వానం పలికారు. అనంతరం పోలీసు శాఖ ఆధ్వర్యంలో సమర్పించిన గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. అంతకుముందు జస్టిస్ పుల్లా కార్తీక్ మన్యంకొండ శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గద్వాల జిల్లాకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయశాఖ, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

● అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ



చేయూత పింఛన్ అనుమతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

అచ్చంపేట, నవంబరు 14 ప్రభాతవార్త: నిరుపేదల సంక్షేమం కోసమే తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం పని చస్తుందని ఎమ్మెల్యే డా. వంశీ కృష్ణ అన్నారు. శనివారం పట్టణంలో అంబేద్కర్ ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి చేయూత పెన్షన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తిస్తుందని, నూతన లబ్ధిదారులందరికీ త్వరలోనే పూర్తిస్థాయిలో నగదు అందుతుందని తెలిపారు. డిఆర్‌డిఏ పిడి ఓబులేష్, మున్సిపల్ కమిషనర్ మురళి, మార్కెట్ కమిటీ చైర్మన్ గోపాల్ రెడ్డి, నాయకులు మాజీ కౌన్సిలర్లు మండల పార్టీ అధ్యక్షులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల పోలీస్ స్టేషన్ సందర్శించిన డిఎస్పీ



ఉప్పునుంతల పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న డిఎస్పీ అల్లె శ్రీనివాసులు

ఉప్పునుంతల, నవంబరు 14 ప్రభాతవార్త: అచ్చంపేట డివిజన్ పోలీస్ అధికారి అల్లె శ్రీనివాసులు శనివారం సాయంత్రం ఉప్పునుంతల పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై పుట్ట మహేష్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పనితీరు, కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణను సమీక్షించారు. కేసుల పెండింగ్, కేసు ఫైళ్లు, క్రైమ్ రికార్డులు, వివిధ రిజిస్టర్లు, తదితర ముఖ్యమైన రికార్డులను డీఎస్పీ పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తు ను త్వరితగతిన పూర్తి చేసి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి మెరుగైన సేవలు అందించాలని, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా మరింత పెంచాలని ఆదేశించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా డీఎస్పీ అల్లె శ్రీనివాసులు తో పాటు అచ్చంపేట సీఐ నాగరాజు, ఎస్సై పుట్ట మహేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

పేద ప్రజల కల నెరవేరుస్తాం : సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్

వెల్దండ, నవంబరు 14 ప్రభాతవార్త : ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి ఆసరా ఉంటుందని సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. మండల కేంద్రా నికి చెందిన గంగాపురం రాములుకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి భూమి పూజ కార్యక్ర మాన్ని సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ నిర్వహించినారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంత ఇంటి కలనుసాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్లను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని అన్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. లబ్ధిదారుడు గంగాపురం రాములు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుని కుటుంబ సభ్యులు సర్పంచ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్సమోని శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ కొయ్యల పుల్లయ్య, వార్డు సభ్యులు కిష్టల్, మల్లీశ్వరి రంగనాథం, మంజుల శ్రీనివాస్, వెంకటేష్, కొండల్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాదేపల్లి మల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భరత్‌గౌడ్, తిరుపతిరెడ్డి, హమీద్, మట్ట నిరంజన్, బొక్కల శ్రీనివాస్, బడ్కా వెంకటయ్య, గోసుల సాయిలు, రేవల్లి రాజు, బాలస్వామి ఉన్నారు.

కురుమూర్తి స్వామి ఆభరణాల ఊరేగింపు



కురుమూర్తి స్వామి ఆభరణాలను, పట్టు వస్త్రాలను భాజా భజంత్రీల మధ్య ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

ఆత్మకూర్ నవంబరు 14, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోనే ప్రఖ్యాతిగాంచిన పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి స్వామి ఆభరణాల అను శనివారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఎస్బిఐ కార్యాలయం నుండి భారీ బందోబస్తు మధ్య ఊరేగింపు నిర్వహిస్తూ స్వామివారి ఆభరణాలను కురుమూర్తి స్వామి దివ్య క్షేత్రానికి తరలించారు. అంతకుముందుగా పట్టణంలోని ఎస్బిఐ కార్యాలయంలోనీ ప్రత్యేక గదిలో ఉంచినటువంటి కురుమూర్తి స్వామి ఆభరణాలను రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తదితరులు తలపై ఎత్తుకొని కార్యాలయంలోని పూజలు నిర్వహించే కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వాకిడి శ్రీహరి మాట్లాడుతూ పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి స్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందని అందులో భాగంగానే ఆత్మకూరు నుండి కురుమూర్తి స్వామి ఆభరణాల తరలింపు విషయంలో పట్టణ సమీపంలోని పరమేశ్వర స్వామి చెంతకు తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి కురుమూర్తి స్వామి దివ్య క్షేత్రానికి తరలించేందుకు ప్రత్యేకంగా వారధి నిర్మాణం చేసి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. వందల సంవత్సరాలుగా ముక్కెర వంశీయుల జాతరగా పేరు పొందే కురుమూర్తి స్వామి జాతరకు లక్షలాదిగా భక్తులు తరలివస్తారని విషయాన్ని ముందుగానే గమనించి జాతరలో అన్ని రకాల చర్యలు భక్తులకు చేపట్టినట్లుగా ఆయన తెలిపారు. ఎస్బిఐ కార్యాలయంలో వనపర్తి ఆర్డిఓ సుబ్రహ్మణ్యం కురుమూర్తి దేవస్థానం పాలకమండలి చైర్మన్ బత్తుల బాలరాజ్ దేవస్థానం ప్రత్యేక అధికారి ముదినేశ్వర్ రెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆభరణాలను ఆత్మకూరు పట్టణానికి చెందిన గాడి వంశీయుల కు తలపై ఉంచి భాజా భజంత్రీలు జయ జయ ద్వానాల మధ్య కార్యాలయం నుండి కురుమూర్తి స్వామి దేవ క్షేత్రానికి తరలించారు.. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ మహేశ్వర్ వనపర్తి జిల్లా పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసి స్వామివారి ఆభరణాల తరలింపుకు బందోబస్తు నిర్వహించారు... మక్తల్ మాజీ ఎమ్మెల్యే కు అవమానం ఆభరణాల పూజా కార్యక్రమంలో తోపులాట.... కురుమూర్తి స్వామి ఆభరణాల పూజా కార్యక్రమంలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని కార్యక్రమానికి విలిచి కనీస గౌరవం ఇవ్వకుండా అవమానించడం పట్ల స్థానిక టిఆర్ఎస్ నాయకులు రవికుమార్ యాదవ్, మండల రామకృష్ణ, కోటేశ్వర్ తదితరులు దేవస్థానం పాలకమండలి చైర్మన్ బత్తుల బాలరాజ్ దేవస్థానం ప్రత్యేక అధికారి మధులేశ్వర్ రెడ్డిలతో వాగ్వాదానికి దిగారు. కురుమూర్తి స్వామి ఆభరణాల పూజా కార్యక్రమానికి గత కొన్ని దశాబ్దాలుగా ఎమ్మెల్యేలు మంత్రులు మరియు మాజీఎమ్మెల్యేలు హాజరవుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరిని గౌరవించి శాలువాలు కప్పే విధానం కొనసాగుతుందని ప్రస్తుత రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి దేవరకద్రయ్య ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తదితరులు మాత్రం మాజీ ఎమ్మెల్యే కు కనీస గౌరవం లభించకుండా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఎస్బిఐ కార్యాలయంలో టిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఒకరినొకరు తోపులాడుకుంటున్న విషయాన్ని గమనించిన ఆత్మకూరు సిఐ మహేశ్వర్ ఆధ్వర్యంలో ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలను చెదరగొట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు..

ప్రభుత్వ ఫలాలను ప్రతి గడపకు చేర్చడమే లక్ష్యం

● పేట నియోజకవర్గం ఇంచార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కుంభం శివకుమార్ రెడ్డి

కోయిలకొండ నవంబరు 14, ప్రభాతవార్త: ప్రభుత్వ ఫలాలను ప్రతి గడపకు చేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నారాయణపేట కాంగ్రెస్‌పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రమైన కోయిలకొండలోని రైతు వేదిక దగ్గర గ్రామ సర్పంచ్ సుజాత ఆనంద్ ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్లను, షాదీ ముబారక్, స్మార్ట్ రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మీ, సీఎం సహాయనిధి చెక్కులను ఆయన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుంభం శివకుమార్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ధనుంజయ్‌గౌడ్, మండల తహసీల్దార్ దీపక్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిట్ల శేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్‌గౌడ్, మాజీ అధ్యక్షులు జి రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సత్యపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వై పవన్ కుమార్‌గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ దోరేపల్లి తిరుపతయ్యగౌడ్, అంకిళ్ల మాజీ ఎంపిటిసి మహేందర్ నాయక్, మాజీ ఎంపిటిసి బండి యాదవ్ కుమార్, నాయకులు రవి నాయక్, సంఘనోనిపల్లి నారాయణరెడ్డి, యాదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు వేముల విక్రం తేజ్ గౌడ్, బూరుగుపల్లి సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, గార్లపాడు మల్లికార్జున్ గౌడ్, మాజీ సర్పంచ్ దస్తగిరి, అఖిల్ నాయక్, మండలం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులుగౌస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి నాగరాజు, సోషల్ మీడియా కన్వీనర్ ఎం రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసానికి ఎంతో అవసరం

● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు



గద్వాల నవంబరు 14, ప్రభాతవార్త : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. రిటైర్డ్ ఎం.ఈ.ఓ. బస్వరాజుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం సరస్వతీ దేవి, భారత తొలి ప్రధానమంత్రి చాచా నెహ్రూ, గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ నీలి శ్రీనివాసులు మాట్లాడుతూ, పుస్తక పఠనం మనిషికి విజ్ఞానాన్ని అందించడమే కాకుండా ఆలోచనా శక్తిని, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితంకాకుండా వివిధ విజ్ఞాన, సాహిత్య పుస్తకాలను చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు. సమాజంలో పఠన సంస్కృతిని పెంపొందించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం



బాలల దినోత్సవంలో పాల్గొన్న నాయకులు

దామరగిద్ద, నవంబరు 14 ప్రభాతవార్త: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని దామరగిద్ద గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అద్దన్ కనికిరెడ్డి మాట్లాడుతూ బాలల సంక్షేమం, విద్య, ఆరోగ్యం, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బక్క నర్సప్ప, ఉపసర్పంచ్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సంతోష, వార్డు సభ్యులు తులసిరామ్, కుర్మప్ప, అనురాధ, సావిత్రమ్మ, అంగన్‌వాడీ టీచర్లు వసంత, మంజమ్మ, ఈశ్వరమ్మ, నాయకులు నీలిమాణిక్యప్ప, వెంకట్రామిరెడ్డి, రఘు, చౌడప్ప, గ్రామస్థులు పాల్గొన్నారు.


మాగనూరు, నవంబరు 14, ప్రభాతవార్త: భారతదేశ తొలి ప్రధాన మంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం శనివారం మాగనూరు మండల కేంద్రంలోని మార్గదర్శి ఉన్నత విద్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పండిత్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల మేనేజ్మెంట్ అధ్యక్షులు ప్రహ్లాద రెడ్డి మాట్లాడుతూ రాబోయే తరాల భవిష్యత్తు నేటి విద్యార్థుల పైనే ఆధారపడి ఉంటుందన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలని వారన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆట పోటీలు క్విజ్ కాంపిటీషన్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు, అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాలఇంచార్జి ప్రిన్సిపాల్ వెంకటయ్యగౌడ్, వనిత, ఉపాధ్యాయులు ఆకాష్‌గౌడ్, శ్రీకాంత్, నర్మదా, నాగేశ్వరి, మహేశ్వరి, రేణుక, నర్సమ్మ, సోనాలిక, తరుణ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు

ఉప్పునుంతల, నవంబరు 14 ప్రభాతవార్త : మాజీ ప్రధాని చాచా నెహ్రూ జన్మదినం సందర్భంగా శనివారం అంగన్వాడి కేంద్రాల్లో బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల అంగన్‌వాడి కేంద్రాల్లో బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉప్పునుంతల గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పౌరులే దేశ భవిష్యత్తుకు పునాదులని ఇలాంటి కార్యక్రమాలు చిన్నారులు నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఐసిడిఎస్ బల్మూర్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి అధికారులు చిన్నారులకు అందించిన పురస్కారాలు ఆయన చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతగాళ్ళ శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ పావని, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, అంగన్ వాడీ కార్యకర్తలు అప్పోజు పద్మ, పద్మ, ఆయా లు నిర్మల, వార్డు సభ్యులు, స్థానికులు బొల్లె బాలు (బాల్ ఎలక్ట్రానిక్ మైబైల్ షాపు యజమాని), బొల్లె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవం మరిచిన బడి పంతుళ్లు.... ప్రతి సంవత్సరం బాలల దినోత్సవం నవంబర్ 14న రావడం ఆనవాయితీ, బాలల దినోత్సవం సందర్భంగా శనివారం కేవలం అంగన్‌వాడి కేంద్రాల్లో మాత్రమే జరుపుకున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తింపు పొందిన ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు బాలల దినోత్సవం మరిచారు. వారు బాలల దినోత్సవం జరుపు కోక పోవడంతో పలువురు విమర్శిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ సంబరాలు జరుపుకోవాలని ఆదేశాలు జారీ చేస్తున్నా స్థానిక మండల శాఖ విద్యాధికారు ల పర్యవేక్షణ లోపించడంతో బాలల దినోత్సవం జరుపుకోవాలని పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.



మాగనూరు మార్గదర్శి విద్యాలయంలో బాలల దినోత్సవం



బాలల దినోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు

ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి

అచ్చంపేట, నవంబరు 14 ప్రభాతవార్త: విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో భారత దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 137 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని విశ్రాంత ఉద్యోగుల సంఘం అసోసియేట్ అధ్యక్షులు మంతటి నారాయణ తెలిపారు. ముందుగాఎవరు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నెహ్రూ 1889న నవంబర్ 14వ తేదీన ఉత్తరప్రదేశ్ లోని అలహాబాదులో జన్మించారన్నారు. భారతదేశ తొలి ప్రధాని, భారత స్వాతంత్ర పోరాట నాయకుడు, పండిత్‌జీగా ప్రాచుర్యం పొందిన ఈయన రచయిత, పండితుడు. భారత రాజకీయాలలో శక్తివంతమైన నెహ్రూ. భారత ఆర్థిక రంగానికి అనువుగా సవరించిన రాజ్య ప్రణాళిక నియంత్రణ విధానానికి నెహ్రూ అధ్యక్షుడిగా ఉన్నారన్నారు. భారత ప్రణాళిక సంఘాన్ని నెలకొల్పి 1951లో మొదటి పంచవర్ష ప్రణాళికను రచించి అందులో పారిశ్రామిక, వ్యవసాయరంగాలలో ప్రభుత్వ పెట్టుబడులను పొందు పరిచారన్నారు. "ది ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ" "ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ "వంటి అనేక ఉన్నత విద్యా సంస్థలను ఆయన ప్రభుత్వం నెలకొల్పిందన్నారు. భారతదేశ బాలలందరికి నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్య అందించాలనే సంకల్పాన్ని నెహ్రూ తన పంచవర్ష ప్రణాళికలో ప్రతిపాదించారన్నారు. ఆయనకు బాలలంటే అంటే చాలా ఇష్టమ న్నారు. పిల్లలు ఆయనను చాచా అని పిలిచేవారనీ ఆయనకు గులాబీ పూలు అంటే చాలా ఇష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అశోక్ ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ రామస్వామి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జంగి రెడ్డి, ప్రభాకర్, రామస్వామి, జయపాల్‌రెడ్డి, మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఖురానుద్దీన్, చంద్రయ్య, చెన్నయ్య, ఆనందం, రాములు, నాగకుమార్, బాలయ్య, రమేష్, మోహన్ రెడ్డి మొదలు వారు పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

గద్వాల నవంబరు14, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయ నిధికి అర్హులైన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. లబ్ధిదారులలో తప్ప మొల్ల నర్సింహులు కు 60,000, కుర్వ అమరేష్ కు , 60, 000, మహేశమ్మా రూ.32,500, చాకలి రాజు రూ.12,000, సావిటికాడి కవిత రూ. 48000, లక్ష్మీ రూ., 12,500, కుర్వ గోవిందురూ.31,000 మాల అనురాధ, రూ., 22,500 పోతురాజు హేమలత రూ., 13,000, తిరుమల నాయక్ రూ., 34,500, చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో.. సర్పంచ్లు పైటల నర్సింహులు, పవన్ కుమార్, కృష్ణ, మాజీ జడ్పీటీసీ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, బండారి భాస్కర్, ఊరుకుంద, రాజేష్, అమరేష్, నరహరి శ్రీనివాసులు ఎంకన్ గౌడ్, గోపి, మల్లేష్ గౌడ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

మాగనూరు, నవంబరు 14 ప్రభాతవార్త: మాగనూరు మండలం కొల్పూరు గ్రామంలోని 33/11కెవి సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా ఆదివారంవిద్యుత్ పరపర నిల్పేయడం జరుగుతుందని విద్యుత్తు ఏఈ రామకృష్ణశనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొల్పూరు సబ్ స్టేషన్‌నుండి సరఫరాజరిగే ఆయా గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు కరెంటు ఉండదని వారు తెలిపారు. వినియోగ దారులు సహకరించాలని విద్యుత్తు ఏఈ రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కొల్లాపూర్, నవంబరు 14, ప్రభాతవార్త : కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామానికి చెందిన రెడ్డి వెంకటస్వామి (38) ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడికి భార్య కావేరి తో పాటు ముగ్గురు కుమారైలు ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబం విషాదంలో మునిగిపోయింది. వెంకటస్వామి మృతి విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సినీ పరిశ్రమకు చెందిన గొల్ల రవి యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ.35 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గొల్లరవి యాదవ్ మాట్లాడుతూ రెడ్డి వెంకటస్వామి గతంలో హైదరాబాద్‌లోని సినీ పరిశ్రమలో పనిచేశారని తెలిపారు. సినిమా ఇండస్ట్రీ యూనియన్‌తరపున బాధిత కుటుంబానికి మరింత సహాయం అందేలా కృషి చేస్తానని, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండ్ల గోపాల్, దాసరిరాజు, దాసరి నర్సింహా, గొల్ల శివ పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే కంపెనీకి మిషన్ భగీరథ నీరు



మాట్లాడుతున్న వార్డు సభ్యులు రమేష్ ముదిరాజ్

వెల్దండ, నవంబరు 14 ప్రభాతవార్త : మండలంలోనీ రాచూర్ గ్రామ శివారులో ఉన్న వింటేజ్ కాఫీ కంపెనీ పరిసర గ్రామాలకు చెందిన ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారని వార్డు సభ్యులు రమేష్ ముదిరాజ్ తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా కంపెనీకి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నీరు అందుతుందని అన్నారు. వింటేజీ కాఫీ కంపెనీ వల్ల ఎంతోమందికి ప్రయోజనం కలుగుతుందని, కంపెనీపై కొందరు కావాలని అసత్యప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. పెట్టుబడిదారులకు సహకారం అందించినప్పుడే గ్రామాలు అభి వృద్ధి చెందుతాయని .గ్రామ యువతతో కలిసి త్వరలోనే కాఫీ కంపెనీ ఎండిని కలిసి గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరు తామని తెలిపారు. వింటేజీ కాఫీ కంపెనీకి అండగా ఉంటామని తెలిపారు.

రోడ్డు ప్రమాదం పై ఫిర్యాదు

వెల్దండ, నవంబరు 14 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని బుధవార్ పేట ఆంజనేయస్వామి ఆలయం ముందు సమీపంలో మండలంలోని అల్లం తోట బాయ్ తండాకు చెందిన ఇస్లావత్ రమేష్ ఇస్లావత్ అంతమ్మ తన బావ కొడుకు బైక్ పై వెళ్తుండగా చెదురుపల్లి గ్రామానికి చెందిన జక్కుల కృష్ణయ్య వెల్దండ కు వస్తుండగా ప్రమాదవశాత్తు రెండు బైకులు ఢీకొనగా తీవ్రంగా రమేష్ అంతమ్మ గాయపడ్డారు. అదే విధంగా కృష్ణయ్య కు గాయాలయ్యాయి. ఈసందర్భంగా గాయపడిన రమేష్ అంతమ్మ హైదరాబాదులోని చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా రాట్లావత్ జయంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్టు ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి

బిజినేపల్లి, నవంబరు 14 ప్రభాతవార్త: బిజినేపల్లి పోలీస్‌స్టేషన్‌ను డీసీపీ బుర్రి శ్రీనివాస్ బుధ వారం తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా వచ్చిన డీఎస్పీకి పోలీసుల గౌరవ వందనం చేశారు. సీఐ అశోక్ రెడ్డి ,ఎస్ఐ శంషోద్దీన్ పుష్పగుచ్ఛం అందించి స్వాగ తం పలికారు. డీసీపీ రిసెప్షన్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, స్టేషన్ రైటర్, ప్రాసెస్ అప్లికేషన్ల ద్వారా తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల ఫైల్స్, రికార్డులను పరిశీలించారు. మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ కు వచ్చే వారితో మర్యాదగా మెలగాలన్నారు. గ్రామాల్లో గస్తీ పెంచాలని, డయల్ 100 ఫిర్యాదుకు వేగంగా స్పందించాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు.

క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయ సంఘం ఎస్‌టీయూ

● ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి

నాగర్‌కర్నూల్, నవంబరు 14 ప్రభాతవార్త: ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణతో పాటు విద్యారంగ అభివృద్ధికి ఎనిమిది దశాబ్దాలుగా విశేష సేవలందిస్తున్న స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్‌టీయూ) క్రమశిక్షణ, జవాబు దారీతనం కలిగిన సంఘంగా గుర్తింపు పొందిందని శాసనమండలి సభ్యులు కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సుఖజీవన్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్‌టీయూ) 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీధర్ రావు అధ్యక్షతన నిర్వహించిన 80 వసంతాల వైభవోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎం. పర్వత్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సయ్యద్ సాబేర్ అలీ, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రమేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంఘం నిరంతరం పోరాడుతోందని తెలిపారు. ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏల బకాయిలతోపాటు అన్ని డీఏలను కలుపుకొని పీఆర్సీ సాధించే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని స్పష్టం చేశారు. జనగణన ప్రక్రియ అనంతరం ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టేలా ప్రభుత్వంతో చర్చించి చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. స్పెషల్ టెట్‌లో ఉపాధ్యాయులందరూ ఉత్తీర్ణత సాధించేలా అవసరమైన అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా అర్హత సాధించాల్సి ఉంటే మాక్ టెస్టుల ద్వారా వారికి తగిన అవగాహన కల్పించి, ఉత్తీర్ణులయ్యేలాసహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం వివిధ కార్యక్రమాలతో బిజీగా ఉన్నప్పటికీ, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి గ్రామపంచాయతీలో ప్రతి తరగతికి ఒకఉపాధ్యాయుడు ఉండేలా పాఠశాలల బలోపేతానికి ఎస్‌టీయూ కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రీప్రైమరీ తరగతులు నిర్వహించేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించి, వాటి అమలుకు ప్రయత్నిస్తామని చెప్పారు. ఉపాధ్యాయులు, పెన్షనర్లు నూతన ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్‌లో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘం కృషి చేస్తోందన్నారు. ప్రస్తుతం కేటాయించిన రూ.576 కోట్లలో రూ.251 కోట్ల మేర ఖర్చు చేసినట్లు వివరించారు. జీవో నంబర్ 190ను అమలు చేయాలని, జీవో నంబర్ 25లో అవసరమైన సవరణలు చేపట్టాలని, మోడల్ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 హెడ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు అంశంపై అధ్యయన కమిటీ ఏర్పాటు చేయాలని, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల పరిరక్షణలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, సమాజ నిర్మాణంలో వారి బాధ్యతను గుర్తించి మరింత జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. క్రమశిక్షణతో కూడిన ఎస్‌టీయూ సంఘం ప్రభుత్వానికి పలునిర్మాణాత్మక సూచనలు అందించడం అభినందనీయమన్నారు. కాళోజీ నారాయణరావు, ప్రొ॥ జయశంకర్, వి.పి. రాఘవాచారి వంటి ప్రముఖులు ఈ సంఘంలో పనిచేయడం సంఘ చరిత్రకు గర్వకారణమని పేర్కొన్నారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల మద్దతు ఎంతో కీలకమని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రమేష్ కుమార్ మాట్లాడుతూ ఎస్‌టీయూ ఎనిమిది దశాబ్దాలుగా ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ అభివృద్ధి కోసం అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు విద్యాశాఖకు అందిస్తున్న విలువైన సూచనలు, సమస్యలపై చేస్తున్న ప్రాతినిధ్యాలు శాఖాపరమైన నిర్ణయాలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని కొనియాడారు. ఉపాధ్యాయుల సమస్యలను సంబంధిత అధికారులదృష్టికి తీసుకువస్తూ విద్యావ్యవస్థ బలోపేతానికి సంఘం చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ఎస్‌టీయూ 80 సంవత్సరాల ప్రస్థానం, ఉపాధ్యాయ ఉద్యమంలో సంఘం పోషించిన పాత్ర, భవిష్యత్తులో చేపట్టాల్సి నకార్యక్రమాలపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. సంఘం అభివృద్ధికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తల సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రతినిధులు పి. సతీష్, అనిల్ కుమార్ రెడ్డి, డి.ప్రభాకర్, కె.రఘురాంరెడ్డి, జిల్లా నాయకులు సత్య నారాయణ, ఈశ్వర్, కర్నాకర్‌రెడ్డి, నరసింహ, నందకిషోర్ యాదవ్‌తో పాటు వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, విశ్రాంత ఉపాధ్యాయులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తికి ఘన స్వాగతం



గద్వాల నవంబరు 14,ప్రభాతవార్త: జిల్లా కోర్టు సముదాయాల భవన నిర్మాణ పనులను పరిశీలించిన హైకోర్టు జడ్జి. జోగులాంబ గద్వాల జిల్లాలో శనివారం హైకోర్టు న్యాయమూర్తి పుల్ల కార్తీక్ పర్యటించారు. ఉదయం ఎర్రవల్లి మండలం పదో బెటాలియన్ అతిథి గృహం వద్ద న్యాయమూర్తికి జిల్లా అధికార యంత్రాంగం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కళ్యాణ చక్రవర్తి, ఇతర అధికారులు మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. అతిథి గృహం వద్ద కాసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం న్యాయమూర్తి గద్వాల మండలం, పూడూరు గ్రామ రెవెన్యూ పరిధిలో నిర్మించనున్న జిల్లా కోర్టు సముదాయాల నూతన భవన నిర్మాణాల స్థలమును పరిశీలించారు. హైకోర్టు న్యాయమూర్తికి భవన నిర్మాణం పనులగురించి అధికారులు వివరించారు. ఈ పర్యటనలో అదనపుజిల్లాన్యాయమూర్తి శ్రీనివాసులు, సీనియర్ సివిల్‌జడ్జి నాగరాజు, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకటేష్, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ నిష్కా పాత్రుడు, ఆర్డీవో శ్రీనివాసరావు డీఎస్పీ మొగిలయ్య, బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ ఆదినారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పరిశీలించిన సర్పంచ్


పెనిమిళ్ళలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ మెడ సాని శ్రీలత విజేందర్ రెడ్డి

ఉప్పునుంతల, నవంబరు 14 ప్రభాతవార్త : మండలంలోని పెనిమిళ్ళ గ్రామంలో విబిజి రాంజీ ఉపాధి హామీ పథకం నుంచి నిర్మిస్తున్న రోడ్డు పనులను గ్రామ సర్పంచు మేడ సాని శ్రీలత విజేందర్ రెడ్డి పరిశీలించారు. వి బిజి రాంజీ ఉపాధి హామీ పథకం కింద జంగయ్య ఇంటి నుంచి ఎనే సోర వంపు వరకు చేపడుతున్న రోడ్డు పనులను త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఉపాధి కూలీలకు ఆమె సూచించారు. విబిజి రాంజీ ఉపాధి హామీ పథకాన్ని కి గ్రామంలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని ఉపాధి పొందాలని గ్రామ సర్పంచ్ మేడసాని శ్రీలత విజేందర్ రెడ్డి సూచించారు. జాబు కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకుహాజరు కావాలనిఆమె సూచించారు. అర్హత కలిగిన వారికి ప్రతి ఒక్కరికి జాబుకార్డు కలిగేవిధంగాసహకరించడం జరుగుతుందని, ఉపాధి హామీ పథకంతో కూలీలకు ఎంతో ఉపాధి కలుగుతుందని ఇతర ప్రాంతాలకు వలసలువెళ్లకుండా ఉపాధిహామీ పథకం ఎంతో ఉపయోగ పడుతుందని ఆమె సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకం చేపడుతున్నపనులను రైతులుసద్వినియోగం చేసుకోవాలని, ఉపాధికూలీలు అధికసంఖ్యలో పాల్గొనే విధంగా కృషి చేయాలని ఆమె సూచించారు. పనులు పరిశీలించిన వారిలో గ్రామ సర్పంచ్ మేడసాని శ్రీలత విజేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ జైపాల్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కిసాన్ సభ జాతీయ 36వ మహాసభలను జయప్రదం చేయండి

● తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి. బాలపీర్



36వ జాతీయ మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించిన రైతు సంఘం నాయకులు

కొల్లాపూర్, నవంబరు 14, ప్రభాతవార్త: రైతులు పండించిన అన్ని పంటలకు స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం మద్దతు ధర నిర్ణయించి పార్లమెంటులో చట్టం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి. బాలపీర్ డిమాండ్ చేశారు. శనివారం కొల్లాపూర్ మండలంలోని ముక్కిడి గుండం, గెమ్య నాయక్ తండా, కుడికిల్ల, నార్లాపూర్ గ్రామాలలో ఏఐకెఎస్ 36వ జాతీయ మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండలో నవంబర్ 15 నుండి 18 వరకు జరిగే జాతీయమహాసభలకు దేశవ్యాప్తంగా 1000మంది ప్రతినిధులు హాజరవుతారని, 15న జరిగే బహిరంగ సభకు లక్షలాది మంది రైతులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మీసాల శ్రీనివాసులు, బి.శివ వర్మ, రాజు, బాలు నాయక్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమోన్మాది అనిల్‌ను వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలి


మాట్లాడుతున్న దళిత ప్రజాసంఘాల నాయకులు


మక్తల్, నవంబరు 14 ప్రభాతవార్త: మక్తల్ మండలం జాజాలపూర్ గ్రామానికి చెందిన దళిత అమ్మాయి అనిత చావుకు కారణమైన అనిల్ ను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి కఠినంగా శిక్షించాలని దళిత ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఐబిలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో నాయకులు మాట్లాడుతూ, డిగ్రీ రెండో సంవత్సరం చదివే అనిత చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామానికి చెందిన అనిల్ వేధింపులను భరించలేక ఆత్మహత్య చేసుకుందని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గత ఏడాది తన తండ్రి చనిపోవడంతో తల్లిని మంచిగా చూసుకోవాలని హైదరాబాద్ లో ఉద్యోగానికి సిద్ధమవుతున్న సమయంలో ప్రేమపేరుతో అనిల్‌ఆమె వెంటపడి వేధిస్తూ తనను పెళ్లి చేసుకోవాలని బలవంతం చేశాడని అన్నారు. తన బిడ్డ చావుకు కారణమైన అనిల్ పై అనిత తల్లి కేసు నమోదు చేసినా పోలీసులు ఇప్పటిదాకా అతడిని అరెస్టు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పోలీసులు నిందితుడు అనిల్ ను వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని, లేని యెడల జిల్లా కేంద్రంగా ధర్నా కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. పోలీసు యంత్రాంగం, రాష్ట్ర ప్రభు త్వం షీటీమ్స్, టోల్ ఫ్రీ నంబర్లతో మహిళల రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని చెబుతున్నప్పటికీ తరచు రాష్ట్రవ్యాప్తంగా ప్రేమోన్మాదుల వేధింపులకు ఎంతోమంది అమ్మాయిలు, మహిళలుఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. దీంతో తల్లిదండ్రులు తమబిడ్డలను పై చదువులు చదివించడానికి భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా పోలీసు యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతపైప్రత్యేక దృష్టితోవారికి భరోసాకల్పించేలా తగుచర్యలతో ఆత్మహత్యలను ఆపాలని కోరారు. ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి జగ్గలి అంజప్ప, ఉపాధ్యక్షులుడిఎస్పి ఈశ్వర్ మహారాజ్, దళిత ప్రజా సంఘ నాయకులు జీర్గల్ నగేష్, మాలల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శిబండారి చంద్రశేఖర్, అంబేద్కర్‌యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, అంబేద్కర్ యువజనసంఘంనాయకులు సందీప్, తరుణ్ పాల్గొన్నారు.

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు

మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

గురుకుల పాఠశాలలో మేరా యువ భారత్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

వనపర్తి, నవంబరు 14, ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా ఆసక్తి పెంపొందించుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఉపాధ్యాయుడు గురువయ్య సూచించారు. మేరా యువ భారత్ ఆధ్వర్యంలో, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ సహకారంతో గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షాట్‌పుట్ తదితర పోటీలను నిర్వహించి విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించారు. నషా ముక్త్ భారత్ – క్రీడల వైపు అడుగులు మత్తు పదార్థాలకు దూరం అనే నినాదంతో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, క్రీడల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామకృష్ణ, గురువయ్య మాట్లాడుతూ..క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఐక్యతా భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగాఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. యువత తమ శక్తిసామర్థ్యాలను సానుకూల మార్గాల్లో వినియోగించుకుని క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సమన్వయకర్త రాజేందర్ గౌడ్, తిరుమలేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

జీతాలు పెంచే వరకు పోరాటం

రూ.26 వేల కనీస వేతనం అమలు చేయాలి

వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదుట

మూడో రోజు కాంట్రాక్టు కార్మికుల నిరసన



ఆస్పత్రి ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

వనపర్తి, నవంబరు 14 ప్రభాతవార్త : కనీస వేతనం రూ.26 వేలకు పెంచే వరకు ప్రభుత్వ ఆసుపత్రుల కాంట్రాక్టు కార్మికుల ఆందోళన ఆగదనిఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆసుపత్రి బ్రాంచ్ నాయకులు గంధం శ్రీనివాస్, లింగంశెట్టి నరసింహ, నరేందర్, కళావతి హెచ్చరించారు. వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత తదితర డిమాండ్ల సాధన కోసం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మాతా శిశు సంరక్షణ కేంద్రం ఎదుట శనివారం మూడో రోజు కూడా కాంట్రాక్టు కార్మికులు నిరసన కొనసాగించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి తమ డిమాండ్లను పరిష్కరించాలని నినదించారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పారిశుధ్య, సెక్యూరిటీ, పేషెంట్ కేర్, సూపర్‌వైజర్ కార్మి కులకు ప్రస్తుతం చెల్లిస్తున్నఅరకొర వేతనాలతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు లేక కార్మికుల జీవనం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 2012 నుంచి కనీస వేతనాల జీవోలను సవరించలేదని, ఆరు నెలల క్రితం ప్రభుత్వం మూడు జోన్లు, నాలుగు కేటగిరీలుగా విభజిస్తూ జీవో నంబర్ 6ను విడుదల చేసిందని తెలిపారు. గత ఐదేళ్లుగా ఆసుపత్రి కార్మికులకు వేతనాల పెంపులేదని, తాజాగా ప్రభుత్వం సవరించిన కనీస వేతనాలనైనా అమలు చేయకపోవడం విచారకరమన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, కాలపరిమితి ముగిసిన ఏజెన్సీలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతినెల ఒకటో తేదీన జీతాలను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పండుగలు, జాతీయ సెలవు దినాలు అమలు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళననుకొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి బ్రాంచ్ నాయకులు రాజేష్, భాస్కర్, మోహన్, షాబాద్, మహేష్, ముజాయిద్, ఖాదర్, భాను, తిరుపతి, శ్రీహరి, రాజు, కుమార్, శ్రీకాంత్, లక్ష్మి, లక్ష్మీపార్వతి, ప్రమీల, గోవిందమ్మ, రహేళ, శాంత, కవితారాణి, ప్రేమకుమారి, రాములమ్మ, సంతోషమ్మ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయ అభివృద్ధికి దాతల సహకారం

గోశాల ,ఈ హుండీ, క్యూలైన్లు గార్డెన్ ఏర్పాటుకు పూజలు


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆలయ మాజీ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి

బిజినేపల్లి, నవంబరు 14 ప్రభాతవార్త: పాలెం గ్రామంలోని శ్రీ అలమేలుమంగ సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి దాతలు సహకారం అందిస్తూ ముందుకు వచ్చారు. ఆలయాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆలయ ప్రాంగణంలో జున్నా శేఖర్ రెడ్డి ఆర్థిక సహకారం శ్రీగోకులం గోశాల ఏర్పాటుకు పూజలు చేశారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్ ఏర్పాటుకు అశోక్ రెడ్డి, దసరా పండుగ సందర్భంగా జమ్మిచెట్టు వద్ద అరుగు నిర్మాణానికి సొప్పరి బాలస్వామి సహకారం అందించారు. ఆలయ ప్రధాన కమాన్‌కు ఇరువైపులా గార్డెన్ల ఏర్పాటుకు ఈషా హాస్పిటల్ యాజమాన్యం ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. భక్తులు ఆన్‌లైన్ ద్వారా మొక్కులు సమర్పించుకునేందుకు ఈహుండీని శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఆధునిక సాంకేతికతను ఆలయ సేవలకు అనుసంధానం చేస్తూ భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు ఈ ఏర్పాటు దోహదపడనుంది అని చెప్పారు. ఆలయ అభివృద్ధికి దాతల సేవలు అభినందనీయమని గ్రామస్తులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. దాతల సహకారంతో ఆలయ ప్రాంగణం మరింత ఆహ్లాదకరంగా, ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లనుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో జనుంపల్లి జైపాల్ రెడ్డి, జున్నా శేఖర్ రెడ్డి, ప్రధాన అర్చకులు కురవి రామానుజాచార్యులు, జయంత్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, సురేందర్, వెంకటేష్, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది శివకుమార్, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్యకాంతితో విద్యుత్ వెలుగులు

● ఉప్పునుంతలలో 3 మెగావాట్ల ప్లాంట్..

● 8.20 ఎకరాల్లో సౌర విద్యుత్ కేంద్రం నిర్మాణం

సుమారు 100 ట్రాన్స్‌ఫార్మర్లకు

విద్యుత్ సరఫరా చేసే సామర్థ్యం

ఉప్పునుంతల, నవంబరు 14 ప్రభాతవార్త : పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడంతో పాటు రైతులకు, విద్యుత్ రంగానికి ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్ పథకం కింద ఉప్పునుంతల మండలంలో భారీ సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని కట్లబండ గ్రామ శివారులో లత్తిపూర్ గ్రామానికి చెందిన జయశ్రీ, శ్రావణ్ కుమార్ రెడ్డి 8.20 ఎకరాల విస్తీర్ణంలో ఈ సౌర విద్యుత్ ప్లాంట్‌ను నిర్మించారు. ఈ ప్లాంట్ ద్వారా మూడు మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయనున్నారు. ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను సుమారు100 ట్రాన్స్‌ఫార్మర్లకు సరఫరా చేయగల సామర్థం ఈ కేంద్రానికి ఉందని నిర్వాహకులు తెలిపారు. సూర్యరశ్మిని వినియోగించుకొని విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా సంప్రదాయ ఇంధన వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడనుంది. ప్రస్తుతం విద్యుత్ అవసరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటోంది. ఈ నేపథ్యంలో ఉప్పునుంతల మండలంలోమూడు మెగావాట్ల సామర్థంతో సౌర విద్యుత్ కేంద్రం ఏర్పాటు కావడం స్థానికంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వ పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులు, భూయజమానులు సౌర విద్యుత్ రంగంలో భాగస్వాములయ్యేందుకు అవకాశం కలుగుతోంది. ఈ సౌరవిద్యుత్ ప్లాంట్‌ను సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించి, ఉత్పత్తి సామర్థం, విద్యుత్ సరఫరా ఏర్పాట్లను వివరంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సోలార్ విద్యుత్ శాఖ ఎస్‌ఈ కెవి నర్సింహారెడ్డి, డిఈఎం.సుధాకర్, ఎడిఎరత్లావత్ శ్రీను, ఏఈ అప్పల నాయుడు, డిఇఇ (ఎంఅండ్ పి) శ్రీనివాసులు, సోలార్ టెక్నీషియన్లు, రమాకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యారంగ సేవలకు జీవిత సాఫల్య పురస్కారం

అసిస్టెంట్ ప్రొ॥ యువరాజుకు ఘన సన్మానం


అసిస్టెంట్ ప్రొ॥ యువరాజును సన్మానిస్తున్న దృశ్యం

వనపర్తి, నవంబరు 14 ప్రభాతవార్త : డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత సాఫల్య పురస్కారం–2026 అందుకున్న పాలమూరు విశ్వవిద్యాలయం వనపర్తి పీజీ సెంటర్ అసిస్టెంట్ ప్రొ॥ యువరాజును కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, పట్టణ అధ్యక్షుడు కదిరేరాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యారంగంలో యువరాజు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూ, యువతకు విద్యా మార్గదర్శకత్వం అందించడం ద్వారా ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అధ్యాపకుల పాత్ర కీలకమని, నిబద్ధతతో విద్యాసేవలు అందించే వారు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. ది ఇండియన్ ఫోరం ఫర్ సోషల్ లీడర్స్ అండ్ అచీవర్స్ సంస్థ యువరాజుకు జీవిత సాఫల్య పురస్కారం అందించడం వనపర్తి జిల్లాకు గర్వకారణమన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మచారి, బి.కృష్ణ, కౌన్సిలర్ శరవంద, ఎల్‌ఐసీ కృష్ణ, ఎండీ బాబా, నాగరాజు, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో పింఛన్లు అందజేత

వెల్దండ, నవంబరు 14 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషి చేస్తున్నారని కో ట్ర సర్పంచ్ శారదా చెన్నయ్య అన్నారు. గ్రామంలో 34 మందికి మంజూరైన నూతన పెన్షన్లను అందజేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్ నాయకులు శాంపురి తదితరులు ఉన్నారు.



బిజినేపల్లిలో ఈగల్ టీం ఆకస్మిక తనిఖీలు

● పశువుల పాకలో భారీగా ఆల్ఫ్రాజోలం పట్టివేత


ఆల్ఫ్రాజోలం స్వాధీనం చేసుకున్న పశువుల పాక

బిజినేపల్లి, నవంబరు 14 ప్రభాతవార్త : బిజినేపల్లి మండల కేంద్రంలో శనివారం ఉదయం ఈగల్ టీమ్ అధికారులు విశ్వసనీయ సమాచారం మేరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా గ్రామ సమీపంలోని కేఎల్ఐ కాలువ ప్రక్కనపంట పొలాల్లోని పశువుల పాకలోభారీ మొత్తంలో ఆల్ఫ్రాజలం పట్టుబడినట్లు సమాచారం. ఘటనకు సంబంధించి పలువురు అనుమానితులను ఈగల్ టీమ్ అధికారులు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్లో విచారణ చేపట్టారు. పంట పొలాల్లో ఆల్ఫ్రాజలం నిల్వలు ఎలా వచ్చాయి, వీటి వెనుక ఎవరెవరి ప్రమేయం ఉంది అనే కోణాల్లో అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనతో బిజినపల్లి మండలంలో కలకలం నెలకొంది. విచారణ పూర్తయిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడించే అవకాశం ఉంది.

సంఘం బండ రిజర్వాయర్ కాల్వ పూడికతీత



అడవి సత్యారంలో రిజర్వాయర్ కాల్వ పుడికతీత పనులు ప్రారంభిస్తున్న శివరాంరెడ్డి

మాగనూరు, నవంబరు 14 ప్రభాతవార్త: సంఘం బండారి రిజర్వాయర్ నుంచి పెగడబండ, అడవి సత్యారం, గ్రామాల రైతు పొలాలకు వెళ్లే కాల్వ పూడిక తీత పనులను శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివరాంరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భముగా శివరాంరెడ్డి మాట్లాడుతూ శతాబ్దాల కాలము నుండి సంగం బండ రిజర్వాయర్ ప్రారంభము అయినప్పటి నుంచి నేటి వరకు పెగడబండ మరియు అడవి సత్యారం, గ్రామాల రైతు పొలాలకు నీళ్లు రాణి పరిస్థితి ఉండేది సంగం బండ ప్రాజెక్టు పనులలో భాగంగా కాలువలు తీశారు. తీసిన కాలువలకు మరమ్మతులు లేకపోవడంతో నేటి వరకు ఒక చుక్క మీరు కూడా వదలని పరిస్థితి ఉన్న సమయంలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు వారి తనయుడు శేష గిరి సూచనల మేరకు ఒక్కొక్కటిగా అభివృద్ధి పనులను ముందుకు తీసుకువెళుతూ పంట పొలాలకు నీళ్లు వచ్చే విధంగా చూడడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. హిటాచి తో కాల్వల పూడిక తీతా పనులు చేయడం వల్ల రెండు గ్రామాల ప్రజలు తెలంగాణ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి కృతజ్ఞతలుతెలియజేస్తున్నారు. ఈకార్యక్రమంలో వెంకట్ రెడ్డి, నర్సింలు, అరుణ్ కుమార్ రెడ్డి, గోపాల్ రెడ్డి, విష్ణువర్ధన్, హుస్సేన్, నాగేష్, ఆయా గ్రామాలకు కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

అట్టహాసంగా అడుగుల భజన

నవాబుపేట, నవంబరు 14 ప్రభాతవార్త: నవాబుపేట మండల పరిధిలోని ఇప్పటూర్ గ్రామానికి చెందిన శ్రీ శివాంజనేయ భజన మండలి ప్రసిద్ధిగాంచిన ఉర్కొండపేట ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అడుగుల భజన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, అట్టహాసంగా నిర్వహించారు. గ్రామస్తులు, యువకులు, ప్రజాప్రతినిధుల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. భజన బృందం సభ్యులు సంప్రదాయ పద్ధతిలో అడుగులు వేస్తూ భక్తి గీతాలు ఆలపించడంతో ఆలయ పరిసరాలు భక్తిమయంగా మారాయి. భజనల తాళాలు, లయబద్ధమైన అడుగులు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆంజనేయ స్వామి నామస్మరణతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు యువతలో సంప్రదాయ కళలు, భజన సంస్కృతిపై ఆసక్తిని పెంచుతాయని పలువురు అభిప్రాయపడ్డారు. భజన మండలి సభ్యుల సమిష్టి కృషిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవికిరణ్ ముదిరాజ్, ఉప సర్పంచ్ నర్సింహులు యాదవ్, వార్డు సభ్యులు అరవింద్, అరుణబాయి, సుధాకర్, శివలీలాశేఖర్, మంచాల యాదయ్య, శివాలయ చైర్మన్ మహేష్, నర్సింగారావు, గోపాల్, గణేష్, శ్రీహరి, రవి, సతీష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే భజన బృందం సభ్యులు కరణ్ జీ, బలరాం, యాదయ్య తదితరులు పాల్గొని భజన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



అమ్మాపూర్‌లో ఆభరణాల శోభయాత్ర

స్వర్ణకాంతులతో అఖిలాండ నాయకుడు

(మొదటి పేజీ తరువాయి)

సువర్ణ భూషితుడిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆభరణాల కాంతులతో కాంచ నగుహ ధగధగలాడుతూ భక్తి శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నాగరాజ్ గౌడ్, కొండ ప్రశాంత్ రెడ్డి, పాలక మండలి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మధుమేహ దినోత్సవం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 14 ప్రభాతవార్త : ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్, జిల్లా ఆరోగ్యశాఖ డిస్ట్రిక్ట్ ఎన్‌సిడి టీం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణలో ఉచిత డయ భెటిస్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ మాజీ గవర్నర్ రాధాకృష్ణ మాట్లాడుతూ, మధుమేహం ఒక్కసారి వస్తే జీవితాంతం ఉంటుందని, కానీ ముందే గుర్తించి జాగ్రత్తలు తీసుకుంటే దానిని పూర్తిగా అదుపులో ఉంచుకోవచ్చని తెలిపారు. తరచుగా దాహం వేయడం, మూత్రం ఎక్కువగా రావడం, అకారణంగా బరువు తగ్గడం, ఎప్పుడూ అలసటగా, నీరసంగా ఉండడం, గాయాలు త్వరగా మానకపోవడం, కళ్ళు మసకగా కనిపించడం డయాబెటీస్ లక్షణాలని, శరీరం లో ఇటువంటి మార్పులు వస్తే వెంటనే షుగర్ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. సుమారు 80 మందికి ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మి ్మ నరసింహగౌడ్, హెల్త్ అసిస్టెంట్ మల్లేష్‌తో కలసి పరీక్షలు నిర్వహించారు. అనంతరం కరాటే శిక్షణకు వచ్చినచిన్నారులతో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి అతిధిగా హాజరైన డా. రమేష్ చంద్ర పిల్లలు చిన్నతనం నుండే చక్కని వ్యాయామం, జంక్ ఫుడ్‌కిదూరంగా ఉండడం, టీవికి, మొబైల్ ఫోన్లకు సాధ్యమైనంత వరకు దూరంగా ఉండడంతో పాటు క్రమశిక్షణ తో కూడిన జీవన్ విధానం అంటే తీపి పధార్థాలు తక్కువగా తినడం, కూల్ డ్రింక్స్ కి దూరంగా ఉండడం, కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువగా తినడం మద్యం, ధూమపానం మానేయాలి. మానసిక ఒత్తిడి తగ్గించుకోవాలి, తగినంత నిద్ర పోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, కార్యదర్శి పరమేశ్వర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్లు దొడ్ల రాజవర్ధన్ రెడ్డి, తెప్ప శ్రీను, మాజీ అధ్యక్షులు లక్ష్మి ్మ నరసింహ గౌడ్, దొడ్ల ఈశ్వర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, రామ కృష్ణారెడ్డి, నూతన సభ్యుడు రాగి శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ భరోసా



నూతన పెన్షన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఇతరమౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ, కల్వకుర్తి సింగిల్ విండో చైర్మన్ భూపతిరెడ్డి, హరిశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, ఎంపీడీఓ యాదయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

(మొదటి పేజీ తరువాయి)



పరదేశినాయుడు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ జానకి

జిల్లా ఎస్పీ పరదేశినాయుడుతో పాటు పోలీసు అమరవీరులకు జిల్లా ఎస్పీ డి.జానకి ఘనంగా నివాళుల ర్పించారు. మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పరదేశి నాయుడు సర్కిల్ వద్ద ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. అనంతరం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్మారక కార్యక్రమంలో చిత్రపటానికి పూలమాల వేసి అమరవీరులను స్మరించుకుంటూ పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి నినాదాలు చేశారు. 1993 నవంబర్ 14న సోమశిలలో విధి నిర్వహణకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలడంతో అప్పటి జిల్లా ఎస్పీ పరదేశి నాయుడు సహా మొత్తం 9 మంది పోలీసు అధికారులు, సిబ్బంది వీరమరణం పొందారు. ఈ ఘటన రాష్ట్ర పోలీసు చరిత్రలో ఒక విషాదకర ఘట్టంగా నిలిచిపోయింది. సోమశిల దుర్ఘటనలో అమరులైన వారు:1. పరదేశి నాయుడు – ఐపీఎస్ 2. కిషోర్ కుమార్ – ఎస్ఐ3. శివ ప్రసాద్ – ఎస్ఐ 4. రంగారెడ్డి – హెడ్ కానిస్టేబుల్ 5. ఎన్. ప్రసాద్ –కానిస్టేబుల్ 6. సుభాన్ – కానిస్టేబుల్ 7. జహబ్ ఇక్బాల్ – కానిస్టేబుల్ 8. జయరాములు –కానిస్టేబుల్ 9. షేక్ హైదర్– కానిస్టే బుల్‌ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అమర పోలీసుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని, వారు చూపిన ధైర్యసాహసాలు, కర్తవ్యనిష్ఠ నేటి తరం పోలీసులకు ఆదర్శమని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది ఆత్మస్థైర్యంతో విధులు నిర్వర్తిస్తూ ప్రజల రక్షణకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డిఎస్‌పి వెంకటేశ్వర్లు, డిసిఆర్‌బి డిఎస్‌పి రమణారెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దిన్ ఆర్‌ఐలు నగేష్, కృష్ణయ్య, అశోక్ కుమార్, ఆర్ఎస్‌ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

మరికల్, నవంబరు 14 ప్రభాతవార్త : అంతర్జాతీయ బాలల దినోత్సవ వేడుకలను శనివారం మరికల్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మరికల్ పట్టణంలోని నోబుల్ హైస్కూల్‌లో విద్యార్థులచే ప్రదర్శింపబడిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల ఆవరణలో దాదాపు 50 మొక్కలు నాటి నీళ్లను పోశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అనిల్ కుమార్, ఉపాధ్యాయులు సాదక్, శ్రీజిత్, ప్రిన్స్, మాథ్యూస్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న చిన్నారులు

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



రాజీవ్ చౌక్‌లో నిరసన తెలుపుతున్న బిజెపి నాయకులు



వనపర్తి, నవంబరు 14 ప్రభాతవార్త : హైదరాబాద్‌లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'భారత్ సమ్మిట్' పేరుతో దేశ ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు నిరసనకు దిగారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్‌చౌక్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇతర రాజకీయ అంశాలతో ప్రజల దృష్టిని మళ్లిస్తోందని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీపై తప్పుడు ఆరోపణలు చేస్తూ దేశ అభివృద్ధిని తక్కువ చేసి చూపించడం సరికాద 'న్నారు. రాష్ట్రంలో రైతులు సాగునీరు, విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. రైతుల సమస్యలను పరిష్కరించి, ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఓటు చోరీ అంశంపై రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలు ప్రజల్లో గందరగోళం సృష్టించేలా ఉన్నాయని బీజేపీ నేతలు విమర్శించారు. రాజ్యాంగ బద్ధమైన సంస్థలపై ఆరోపణలు చేయడం మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండాప్రజలకు ఇచ్చిన హామీలఅమలు, రైతుల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతూరి బుద్దన్న, రామన్నగారి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, వరణాసి కల్పన, కోశాధికారి బండారు కుమారస్వామి, మాజీ పార్లమెంట్ కోకన్వీనర్ దాసరాజు ప్రవీణ్, జిల్లా కార్యదర్శి సరోజ, దళిత మోర్చా సీనియర్ నాయకులు కుమార్, అధికార ప్రతినిధి నక్క మహేష్, పట్టణ అధ్యక్షుడు బత్తిని మధుసూదన్, వాణిజ్య సెల్ కన్వీనర్ కొండోజి గోపీనాథ్, దళిత మోర్చా అధ్యక్షుడు గంధం ప్రవీణ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు అరవింద్, మహిళా మోర్చా అధ్యక్షురాలు కవిత, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు తిరుపతి యాదవ్, పట్టణ ఉపాధ్యక్షుడు పవన్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ సాగర్, వెంకటేష్ నాయక్, పట్టణ కోశాధికారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సగరుల హక్కుల సాధనకు సమరశంఖం

16న కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయాలి

బీసీడీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని డిమాండ్

జిల్లా సగర సంఘం అధ్యక్షుడు మూడల తిరుపతయ్య సాగర్



మాట్లాడుతున్న మూడల తిరుపతయ్య సాగర్

వనపర్తి, నవంబరు 14 ప్రభాతవార్త : సగరులను బీసీడీ నుంచి బీసీ ఏలోకి మార్చాలనే డిమాండ్‌తో ఈ నెల 16న వనపర్తి కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా సగర సంఘం అధ్యక్షుడు మూడల తిరుపతయ్య సాగర్ పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి పట్టణంలోని మర్రికుంట జిల్లా సగర కల్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సగరుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న ఈ నిరసన కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాల నుంచి సగరులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. జిల్లా ముఖ్యనాయకులు, యువజన నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు సమష్టిగా పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘటితంగా ఉద్యమించినప్పుడే తమ హక్కుల సాధనకు బలం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గొబ్బూరి చంద్రయుడు, కోశాధికారి గుంటి సత్యం సాగర్, ముఖ్య సలహాదారుడు పల్లె సత్య నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుక సత్యం సాగర్, రాష్ట్ర కోశాధికారి చీర్ల విష్ణు, రాష్ట్ర నాయకుడు పెబ్బేరు శ్రీనివాసులు సాగర్, వనపర్తి మండల అధ్యక్షుడు చీర్ల ఆంజనేయులు సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, పట్టణ అధ్యక్షుడు బుజ్జన్న, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చీర్ల శ్రీనివాసులు, సోషల్ మీడియా ఇన్‌చార్జి కొమ్ముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ భారతానికి పునాదులు - మన చిన్నారులు

బాలల సంక్షేమంపై గ్రామంలో ప్రత్యేక దృష్టి సారిద్దాం

విద్యార్థుల సమక్షంలో కొండూరులో ప్రత్యేక గ్రామసభ నిర్వహణ

బాలల భవిష్యత్తు బాగుంటేనే గ్రామ భవిష్యత్తు బాగుంటుంది: సర్పంచ్ కేతూరి ధర్మతేజ



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ కేతూరి ధర్మతేజ

కొల్లాపూర్, నవంబరు 14 ప్రభాతవార్త: జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలల సంక్షేమం, హక్కులు, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇచ్చిన ఆదేశాల మేరకు పెంట్లవెల్లి మండలం కొండూరు గ్రామంలో సర్పంచ్ కేతూరి ధర్మతేజ అధ్యక్షతన విద్యార్థుల సమక్షంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బాల్యవివాహాల నిర్మూలన, పోషకాహార లోపనివారణ, బాలల ఆరోగ్యం, విద్య, సామాజిక భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పలు తీర్మానాలు చేశారు. బాలల సంక్షేమం పట్ల గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇందుకు గ్రామపంచాయతీ పూర్తి సహకారం అందిస్తుందని సర్పంచ్ తెలిపారు. గ్రామంలోని అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది బాలల ఆరోగ్యం, పోషణ, సంరక్షణ కోసం చేపడుతున్న కార్యక్రమాలను సభలో



వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ హక్కులు, సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థులు పాఠశాలలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడటంతో పాటు బాలలపై వేధింపులు, హింస జరగకుండా, మత్తు పదార్థాల ప్రభావానికి గురికాకుండా గ్రామ స్థాయిలో పటిష్టమైన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ ధర్మతేజ స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు గ్రామపంచాయతీ తరఫున కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బాలల భవిష్యత్తు బాగుంటేనే గ్రామ భవిష్యత్తు బాగుంటుందని, ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, సురక్షితంగా, విద్యావంతంగా ఎదిగేలా గ్రామమంతా బాధ్యతతీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లబోతుల గోపాల్, ఉపసర్పంచ్ వడ్డెమాన్ రాముడు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వరలక్ష్మి, మండలమహిళా సంఘం సీసీ దేవన్న, వార్డు సభ్యులు కావలి ఈశ్వరయ్య, దొబ్బలి వెంకటయ్య, గుండిమల్ల సుధాకర్, వడ్డెమాన్ శిరీష, నాయకులు మీనిగా సత్యం, రెడ్డి సుగూరి, డీలర్ కురుమయ్య, బాలస్వామి, అశోక్, బంగారి, మోహన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి బిచ్చన్న, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

దేశ నిర్మాణంలో నెహ్రూ సేవలు చిరస్మరణీయం

ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి



పార్టీ కార్యాలయంలో జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

వనపర్తి, నవంబరు 14 ప్రభాతవార్త : భారతదేశ తొలి ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దేశ నిర్మాణానికి వేసిన పునాదులు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, పట్టణ అధ్యక్షుడు కదిరే రాములు అన్నారు. నెహ్రూ 137వ జయంతి వేడుకలను శనివారం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా, పట్టణ కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన నెహ్రూ స్వతంత్ర భారతదేశ తొలి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి దేశ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. పారిశ్రామిక, వ్యవసాయ, విద్యా, వైద్య, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన అందించిన ప్రోత్సాహం దేశ ప్రగతికి దోహదపడిందన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమానత్వం, శాస్త్రీయ దృక్పథం వంటి విలువలకు ఆయన ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. చిన్నారులంటే నెహ్రూకు అమితమైన ప్రేమ ఉండేదని, పిల్లలే దేశ భవిష్యత్తు అని విశ్వసించి వారి విద్య, సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ చూపారని గుర్తు చేశారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఏటా నవంబర్ 14న బాలల దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెహ్రూ ఆశయాలను నేటి తరానికి తెలియజేస్తూ దేశ సమగ్రత, అభివృద్ధి కోసంఆయన చేసిన సేవలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, బి.కృష్ణ, కోళ్లవెంకటేష్, కౌన్సిలర్లు క్రాంతికుమార్‌గౌడ్, ధనలక్ష్మి, విజయలక్ష్మి, మహేశ్వరి, ప్రీతంబర్ నాయక్, శరవంద, మాజీ కౌన్సిలర్ గణేష్, సేవాదళ్ జిల్లాఅధ్యక్షుడుజానకిరాములు, మైనార్టీ నాయకులు ఎండీ బాబా, సురేష్, ఎస్సీ డిపార్ట్‌మెంట్ పట్టణ అధ్యక్షుడు అనిల్, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలల సర్వతోముఖాభివృద్ధికి బాలోత్సవాలు దోహదం

- **రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



బాలమిత్ర బాలోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, నవంబరు 14 ప్రభాతవార్త : విద్యార్థుల్లో చదువుతో పాటు సామాజిక విలువలు, విజ్ఞానం, దేశభక్తి, సంస్కారం పెంపొందించేందుకు బాలోత్సవం వంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నేడు కల్వకుర్తిలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఏడ్మ సత్యంతో కలిసి బాలమిత్ర బాలోత్సవం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా చిన్ననాటి నుంచే సామాజిక స్పృహ, మానవీయ విలువలు, విజ్ఞాన విషయాల పట్ల ఆసక్తి, జిజ్ఞాసను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ లక్ష్యంతో బాలమిత్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలోత్సవ కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ప్రతిభను వెలికితీసేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. బాలల భవిష్యత్తుకు బాటలు వేసే ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాము నాయక్ నాయకులు నాగులు నాయక్, స్కైలాబ్, నరేష్, శ్రీను కిషోర్, రమేష్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

సోమశిల దుర్ఘటన జరిగి నేటితో 33 సంవత్సరాలు పూర్తి

మందుపాతర పేలి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ పరదేశి నాయుడుతో సహా 8 మంది మృతి

వారు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా అదనపు ఎస్పి ఎన్ వెంకటేశ్వర్లు



ఎస్పీ పరదేశినాయుడు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పోలీస్ సిబ్బంది

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 14 ప్రభాతవార్త: పరదేశి నాయుడు 1987 బ్యాచ్ ఐపీఎస్ ఆఫీసర్‌గా సెలెక్ట్ అయి09.11.1993 నా ఉమ్మడిమహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీగారావడం జరిగింది అట్టి సమయంలో పీపుల్స్ వార్ గ్రూపు ప్రాబల్యం ఎక్కువగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది, పరదేశి నాయుడు పిడబ్ల్యుజి చేస్తున్న అరాచకాలను అరికట్టడానికి అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని గమనించిన పీపుల్స్‌వార్ గ్రూప్‌జిల్లా ఎస్పీపైఎలాగైనా కక్ష తీర్చుకోవాలని ప్రయత్నించారు. ఆ సమయంలో సోమశిలలోని ఫారెస్ట్ అతిథి గృహాన్ని మావోయిస్టులుపేల్చి వేశారన్న సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ తన సిబ్బందితో కలిసి 14.11.1993న సోమశిల వెళ్లారు. ఎస్పీ వచ్చారన్న సమాచారం అందుకున్న మావోయిస్టులు ఆయన తిరుగు ప్రయాణం లో ప్రయాణిస్తున్న బస్సు శుద్ధగట్టు మలుపు వద్దకు రాగానే ముందే అమర్చుకున్న మందు పాత్ర పేల్చారు. ఈ దుర్ఘటనలో ఎస్పీతో పాటు మిగిలిన సిబ్బంది అక్కడికక్కడే వీరమరణం పొందారు. ఈ దుర్ఘటన రాష్ట్ర పోలీస్ చరిత్రలో ఒక్కవిషాద ఘట్టంగా మిగిలింది. ఈ దుర్ఘటనలో చనిపోయిన పోలీసుల వివరాలు 1.పరదేశి నాయుడు(ఐపిఎస్) 2. కిషోర్ కుమార్ (ఎస్సై)3. శివ ప్రసాద్ (ఎస్సై) 4. రంగారెడ్డి (హెడ్ కానిస్టేబుల్) 5.ఎన్ ప్రసాద్ (కానిస్టేబుల్) 6.సుభాన్ (కానిస్టేబుల్) 7.జహబ్ ఇక్బాల్ (కానిస్టేబుల్) 8. జయ రాములు(కానిస్టేబుల్) 9. షైక్ హైదర్ (కానిస్టేబుల్) జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్మారక కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరదేశి నాయుడు త్యాగాలను స్మరించుకుంటూ నేటితరం పోలీసులు ఆయన ఆశయాలు, ఆదేశాలు తప్పకుండాపాటించాలని ఆత్మస్థైర్యం కోల్పోకుండా పోలీసులు ధైర్య సాహసాలు ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జగన్, రాఘవరావు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై బీజ్జ. శ్రీనివాసులు, ఆర్ఎస్ఐలు శివాజీ, గౌస్ పాషా, ప్రశాంత్, కళ్యాణ్, రాంరెడ్డి లతోపాటు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా వాలంటీర్లను నియమించాలి

మక్తల్, నవంబరు 14 ప్రభాతవార్త: మక్తల్ మండలంలో జడ్పీహెచ్ఎస్, ఎంపీహెచ్ఎస్ పాఠశాలల్లో విద్యార్థుల అవసరం నిమిత్తం విద్యా వాలంటీర్లను నియమించాలని హైస్కూల్ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలుకోరుతున్నారు. మండలంలోని పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత ఉందని వారు తెలిపారు. దీనివల్ల విద్యార్థులు సబ్జెక్టుపై పట్టు సాధించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గణితం, ఫిజికల్ సైన్స్, ఆంగ్లం బోధకుల కొరత ఉందని పేర్కొన్నారు. సబ్జెక్టు టీచర్లు లేని చోట ఉన్న టీచర్లతోనే బోధింపజేస్తున్నారని, ఈ విధానం విద్యార్థులకు పూర్తిగా న్యాయం జరగడం లేదని అన్నారు. వార్షిక పరీక్షలు దగ్గరలో ఉన్నందున కనీసం ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అవసరం ఉన్న చోట, కొరత ఉన్న చోట విద్యా వాలంటీర్లను నియమించాలని కోరారు. నారాయణపేట జిల్లా కలెక్టర్, డీఈఓ, ప్రభుత్వం వారు పరిశీలించి వాలంటీర్లను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఆదివాసిలను తరలిస్తే ఉద్యమం తప్పదు

పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొ॥ లక్ష్మణ్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొ॥ లక్ష్మణ్

అచ్చంపేట, నవంబరు 14 ప్రభాతవార్త : చెంచు పెంటల్లో నివసిస్తున్న ఆదివాసి చెంచులను తరలిస్తే ఉద్యమం తప్పదని పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ॥ లక్ష్మణ్ అన్నారు. శనివారం పట్టణంలో టీఎన్జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత రెండు రోజులుగా వటవర్ల పల్లి, సార్లపల్లి, గ్రామాలలో తిరిగి ఆదివాసి గిరిజనుల ఆత్మఘోషను తెలుసుకోవడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం డి బీర్స్, కంప వంటి కంపెనీలతో కుమ్మక్కై నల్లమల అడవి ప్రాంతంలోయురేనియం తవ్వకాలకు కుట్రపన్నుతోందని వారు మాట్లాడారు. అందుకోసమే 15 లక్షల పరిహారం 5 ఎకరాల భూమి ఆశతో ఆదివాసి గిరిజనులనుతరలించే ప్రయత్నం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఇలాంటి కుట్రపూరిత ప్రయత్నాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ 50 శాతం మంది మొగ్గు చూపారని మిగతా 50 శాతం మంది మేము వెళ్ళేది లేదంటూ అడ్డుపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, బాలయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పాత్రికేయుల పాత్ర కీలకం

నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు ఘన సన్మానం

నర్వ, నవంబరు 14 ప్రభాతవార్త: నర్వ మండల ప్రెస్ క్లబ్‌కు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దండు అయ్యప్ప ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వి.మహేశ్వర్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎం.లక్ష్మణ్ లతో కలిసి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు, బీఆర్ఎస్ మండల నాయకుడు దండు అయ్యప్ప నివాసం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు, అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, ఇతర కమిటీ సభ్యులకు శాలువాలతో సత్కరించారు. అనంతరంస్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఐకమత్యంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కమిటీకి భవిష్యత్తులో మరింత మంచి పేరు రావాలని శుభాకాంక్షలు తెలిపారు.



నర్వ మండల ప్రెస్ క్లబ్‌కు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు